ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

శనివారం,
7 సెప్టెంబర్ 2024







# గణపయ్య.. శుభమివ్వు!

## నేటి నుంచే వినాయక నవరాత్రి ఉత్సవాలు షురూ..

| తొలిపూజకు సిద్ధమైన గణనాథులు | ఉట్టిపడేలా ముస్తాబైన మండపాలు |
|---|---|

- ఊరూరా మొదలైన నవరాత్రుల హంగామా
- అల్లర్లు కాకుండా నియమ నిబంధనలూ రెడీ..
- నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత..
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.. : ఎస్పీ అఖిల్ మహాజన్..

అందరికీ వరాలిచ్చి.. భక్తుల కోరిన కోర్కిలు తీర్చే గణనాథుడు వచ్చేస్తున్నాడు. చిట్టి ఎలుకను ఎక్కి.. గట్టి కుడుములు మెక్కి.. యావత్ ప్రజానీకాన్ని భక్తిపారశ్యంలో ముంచెత్తడానికి తరలివస్తున్నాడు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు వారం రోజుల ముందే పండుగ వాతావరణం నెలకొంది. చిన్నా.. పెద్దా అనే తారతమ్యం లేకుండా అంతా కలిసికట్టుగా జరుపుకునే ఈ పండుగ అందరిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. నేడు వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించడంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో నవరాత్రులు సజావుగా జరిపేందుకు శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని అటు పోలీసుశాఖ.. ఇటు విద్యుత్ శాఖ పలు సూచనలు జారీ చేస్తోంది. గతంలో పోల్చుకుంటే ఈ ఏడాది చవితి వేడుకలు భిన్నంగా జరుగనున్నాయి. ఇందుకుగాను పలు సూచనలు చేస్తూ ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది...

### అదిరిన అలంకరణ..!!

గ్రామం నుంచి మండలాలు, జిల్లాల నుంచి ఇలా అన్నింటా మండపాలను నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్నారు. ఒకరికి ధీటుగా మరొకరు తమ గణేశుడి మండపం, విగ్రహం ప్రత్యేకంగా ఉండాలని పోటీపడ్డారు. అలంకరణలోనూ ఇంటరీయర్ డిజైన్స్‌తో ఆకట్టుకునేలా చేశారు. ప్రత్యేక లైటింగ్, మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రతీ మండపం వద్ద ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా శివలింగాలు, ఆవుల ప్రతిమలతో పుణ్యస్థలంగా తీర్చిదిద్దారు. ఏ గల్లీ చూసినా వినాయకుడే దర్శనమిస్తూ ఆహ్వానం పలుకుతున్న అనుభూతి కలగక మానదు. పది రోజుల పాటు వినయకుడి మండపాల వద్ద కొలాహలం కొనసాగనున్నది...

(ప్రజానావ, వేములవాడ)











## మండపాలు ఏర్పాటు చేసేవారికి పోలీసు వారి విజ్ఞప్తి

- గణేష్ మండపాలను ప్రజారవాణ, ఎమర్జెన్సీ వాహనలు ఇబ్బంది లేకుండా ఎర్పాటు చేసుకోవాలి..
- మండపాలు ఏర్పాటు చేసేవారు సంబంధిత శాఖల అనుమతి, విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలి.
- మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులందే, మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
- గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమీటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను ఏర్పాటు చేయాలి.
- గణేష్ ప్రతిమలు కుర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణం మంచి నాణ్యతతో ఏర్పాటు, షార్ట్ సర్క్యూట్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.
- గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శన దృష్టిలో వుంచుకొని భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి.
- వృద్ధులు, చదువుకునే విద్యార్థులు, చిన్నపిల్లలకు ఎలాంటి ఇబ్బందుల కలగకుండా ఉండే చిన్న స్పీకర్లను పోలీస్ శాఖ వారి అనుమతితో ఏర్పాటు చేసుకోవాలి.
- సుప్రింకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
- మండపాల్లో, శోభాయాత్రలో డీజేను వాడొద్దు.
- గణేష్ మండపాల (మద్యం తాగడం, పేక ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, ఇతరులను కించపరిచేలా ప్రసంగాలు, పాటలు పూర్తిగా నిషేదం.
- మండపాల్లో ఏదైగా అనుమానాప్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తుల కనిపించినట్లయితే తక్షణమే (డైయల్ 100) గానీ లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.
- మండపాల వద్ద అగ్ని ప్రమదాలు సంభవించే అవకాశం ఉన్నందున నీరు, ఇసుక ఏర్పాటు చేయాలి.
- సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్స్, వదంతులను నమ్మకుడదు. ఎలాంటి సందేహాలు ఉన్న పోలీసు వారికీ లేదా (డయల్ 100) కి సమాచారం అందించాలి.
- మధ్యాహ్నం నుండి గణేష్ శోభాయాత్ర ప్రారంభించి నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
- మహిళ రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, గణేష్ మండపాలవద్ద మహిళలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు.

## పోలీసుల సూచనలు పాటించాలి



నవరాత్రి ఉత్సవ వేడుకల్లో ప్రతీ ఒక్కరు పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలి. ఆనందోత్సాహాల నడుమ వేడుకలను జరువుకోవాలి. ప్రతి మండపంపై పోలీసుల ప్రత్యేక నిఘా ఉంటుంది. నిబంధనలు అతిక్రమించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తాం. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ఆనందోత్సవాల నడుమ వేడుకలు జరువుకోవలని అన్నారు. ప్రతి ఒక్కరు పోలీసు శాఖ వారికి సహకరించాలన్నారు.

- ఎస్పీ అఖిల్ సుహాజన్,
రాజన్న సిరిసిల్ల